APTEL/26/A4269

అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ మంగళవారం 20 అక్టోబర్ 2026 సంపుటి: 01 సంచిక :144 పేజీలు : 04 వెల: 2-00/-

దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయి

- స్టాక్ మార్కెట్ పతనంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు.. 2027లో ఆ ముప్పు పొంచి ఉందని హెచ్చరిక!
- భారత మార్కెట్ బలహీనతకు సులభమైన నిధుల ఉపసంహరణ కూడా కారణమన్న నిర్మల
- 2027లో విదేశీ పెట్టుబడుల తరలింపు పెద్ద సవాలుగా మారే అవకాశం



పెట్టుబడిదారులు తమ షేర్లను సులభంగా విక్రయించి డబ్బులు వెనక్కి తీసుకుంటుండటం కూడా స్టాక్ మార్కెట్ బలహీనపడటానికి ఒక కారణమని మిగతా 2లో


మోదీ ప్లాన్..షా ఆచరణ..జ్ఞానేశ్ అమలు

- ప్రధాని మోదీ తెరవెనుక ఉంటూ ఓట్ల చోరీ కుట్రకు పథక రచన చేస్తే, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆచరించారని, దానిని సీఈసీ జ్ఞానేశ్ అమల్లో పెట్టారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు
- ఓట్ చోరీకి పాల్పడిన ఈ ముగ్గురు చట్టం ముందు దోషులుగా నిలబడి తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



మార్గోవా: ప్రధాని మోదీ తెరవెనుక ఉంటూ ఓట్ల చోరీ కుట్రకు పథక రచన చేస్తే, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆచరించారని, దానిని సీఈసీ జ్ఞానేశ్ అమల్లో పెట్టారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓట్ చోరీకి పాల్పడిన ఈ ముగ్గురు చట్టం ముందు మిగతా 2లో

గాంధీ, నెహ్రూ, యాదవ్‌ల నాయకత్వం మాకొద్దు



- ముస్లింలు ఎవరికీ బానిసలు కాదన్న ఒవైసీ
- ఓటు బ్యాంకుగా ముస్లింలు మిగిలిపోవద్దని వ్యాఖ్య
- సొంత నాయకత్వాన్ని నిర్మించుకోవాలని పిలుపు
- ముస్లిం సమాజానికి ఇకపై గాంధీ, నెహ్రూ లేదా యాదవ్ కుటుంబాల నాయకత్వం అవసరం లేదని, సమాజంలో నుంచే సొంతంగా నాయకులు ఎదగాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

ముస్లిం సమాజానికి ఇకపై గాంధీ, నెహ్రూ లేదా యాదవ్ కుటుంబాల నాయకత్వం అవసరం లేదని, సమాజంలో నుంచే సొంతంగా నాయకులు ఎదగాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని

ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ఎన్ఐయుఎం క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన

- తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది.
- ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.
- అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.
- ఈ కార్యక్రమంలో DGP సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
- ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేట్‌ను తీర్చిదిద్దినట్లు ని అధికారులు వెల్లడించారు.



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐ‌పి‌ఎస్ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేట్‌ను తీర్చిదిద్దినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా 2లో

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన

మిజోరం సీఎం లాల్‌దుహోమా



- నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ.. మున్సిపల్ ఎన్నికలపై విపక్షాలకు లోకేశ్ చురకలు
- పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్
- ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లాల్‌దుహోమాను మిగతా 2లో

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి..

నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి

- ప్రజాధనంతో నిర్మించిన రోడ్డును ధ్వంసం చేస్తారా?.. పవన్ కల్యాణ్ సీరియస్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం
- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం



ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంత సముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను

వెంటనే పరిష్కరించాలి



- కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక
- నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
- లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను మిగతా 2లో

ఇప్పుడు అలాంటి చర్య ఒక్కటైనా ఉందా?

తక్షణమే కేంద్ర పారా మిలటరీ బలగాలు దించాలి

తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ విజయదశమి శుభాకాంక్షలు

- నామినేషన్లు వేయించలేకపోతే నిపోయేది ఎస్ఈసీ పరువే
- గతంలో చంద్రబాబుకు కరుడుగట్టిన తీవ్రవాదిలా మద్దతుదారుడైన
- నిమ్మగడ్డ ప్రసాద్ ఎస్ఈసీగా ఉన్నప్పుడే మేము ఎన్నికలు నిర్వహించాం
- అప్పుడు ఎస్పీలను, డీఎస్పీలను ఎడాపెడా బదిలీలు, సస్పెండ్ చేశారు
- మా సూచనలన్నింటికీ ఎస్ఈసీ తలూపారు.. అవి అమలు చేస్తే నిష్పాక్షికంగా వ్యవహరించినట్లు..



తాడేపల్లి: తెలుగు ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు.. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమని తెలిపారు. మిగతా 2లో

బాబూ.. ఇది ప్రజాస్వామ్యం!

రాజకీయ దౌర్జన్యం కాదు!



- ఆంధ్రప్రదేశ్‌లో ఇందుకు భిన్నంగా జరిగితే ఆశ్చర్యపోవాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని,ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్‌లు వేయకుండా చేయాలని, అధికార తెలుగుదేశం పార్టీ తన గుండాలను రంగంలో దించింది.
- ఏపీ ప్రతిష్టను పణంగా పెట్టి మరీ ప్రభుత్వపక్షమే అరాచకాలకు దిగింది. వారు ఏకంగా వైఎస్సార్‌సీపీ లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై హత్యాయత్నానికి తెగబడ్డారంటే ఈ ఎన్నికలు ఎలా జరగబోతున్నాయో అర్థం అవుతూనే ఉంది.


ఆంధ్రప్రదేశ్‌లో ఇందుకు భిన్నంగా జరిగితే ఆశ్చర్యపోవాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని, మిగతా 2లో

- ఉండవల్లిలో చంద్రబాబు మీడియా సమావేశం
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీపై చంద్రబాబు విమర్శలు
- మెగా డీఎస్సీని అడ్డుకోవాలని వందల సార్లు కోర్టుకెళ్లారని ఆగ్రహం
- 55 సేవలపై ప్రజల అభిప్రాయం తీసుకుని జవాబుదారీతనం పెంచామని వెల్లడి
- విధ్వంసంతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించామని ఉద్ఘాటన
- దావూద్ ఇబ్రహీంలా బెంగళూరు నుంచి అరాచకాలు నడిపిస్తున్నారని ఆరోపణ
- గత స్థానిక ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు, దౌర్జన్యాలపై తీవ్ర విమర్శలు
- హింసా రాజకీయాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన
- నేరస్థులపై కఠిన చర్యలు తప్పవని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

దావూద్ ఇబ్రహీం ఎక్కడో ఉండి నేరసామ్రాజ్యం నడిపిస్తుంటాడు..

ఇతడు కూడా అంతే!

రోడ్డు వేస్తే ట్రాక్టర్ తో దున్నేశారు.. ఇదేం పైశాచిక ఆనందం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం వేసిన రోడ్డును కొందరు ట్రాక్టర్‌తో దున్నేశారని, ఇది వారి పైశాచిక ఆనందానికి, ఉన్మాదానికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి 60

శాతం స్థానాల్లో పోటీ చేస్తాం



- అరకులో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో నాగబాబు కీలక వ్యాఖ్యలు
- గిరిజన సమస్యల పరిష్కారంపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారన్న ఎమ్మెల్సీ
- పొత్తుల చర్చల నేపథ్యంలో నాగబాబు వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం

జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్ కొణిదెల నాగబాబు రాబోయే ఎన్నికల సీట్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలోని దాదాపు మిగతా 2లో

దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగానే ఉన్నాయని స్పష్టం చేశారు. అదే సమయంలో విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోవడం 2027లో భారత్‌కు పెద్ద సవాలుగా మారవచ్చని హెచ్చరించారు.అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో నగదు లభ్యత సులభంగా ఉండటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను త్వరగా ఉపసంహరించుకుంటున్నారని ఆమె వివరించారు.ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగం వైపు మళ్లుతున్నాయని సీతారామన్ పేర్కొన్నారు. ఏఐతో సంబంధం ఉన్న కంపెనీల్లో పెట్టుబడుల కారణంగా తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లపై పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వివరించారు. అమెరికా, ఏఐ రంగాల వైపు నిధులు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.అయితే ప్రపంచవ్యాప్తంగా ఏఐ పెట్టుబడుల ఊపు తగ్గి మార్కెట్లు పడిపోయినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఆ తరహా పెట్టుబడులు పెద్ద ఎత్తున రాకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు. అధునాతన సాంకేతిక రంగంలో భారత్ వెనుకబడలేదని, సెమీకండక్టర్ తయారీపై కూడా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ ప్రధాన సూచీలు దాదాపు 12 శాతం పడిపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. అయినా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుంచి భారీగా నిధులను వెనక్కి తీసుకుంటున్నారు.నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత ఈక్విటీల్లో 33 బిలియన్ డాలర్లకు పైగా విలువైన షేర్లను విక్రయించారు. అక్టోబర్ 16న మాత్రం వరుసగా 15 సెషన్ల పాటు విక్రయాలు జరిపిన తర్వాత ఎఫ్ఐఐలు మళ్లీ నికర కొనుగోలుదారులుగా మారారు. ఆ రోజు సుమారు రూ.1,166 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మరోవైపు, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐలు) 45 సెషన్ల కొనుగోళ్ల పరంపరను ముగించి, సుమారు రూ.3,661 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

మోదీ ప్లాన్..షా ఆచరణ..జ్ఞానేశ్ అమలు

దోషులుగా నిలబడి తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ గోవాలో చేపట్టిన మూడు రోజుల గోయ్ రఖోన్ యాత్ర ముగింపు కార్యక్రమం ఆదివారం మార్గోవాలో జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులతో కలిసి రెండు కిలోమీటర్ల మేర నడిచి తర్వాత రాహుల్ మాట్లాడారు. ప్రభుత్వ కాంట్రాక్టులను కొందరు సన్నిహిత పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేస్తూ వారి నుంచి నిధులు దండుకుంటున్నారని కేంద్రాన్ని విమర్శించారు. 'మీరేం కంగారుపడకండి. గోవా గురించి మీరు చూసుకోండి. ఢిల్లీలో ఉండి ప్రధాని మోదీ, అమిత్ షాల విషయం మేం చూసుకుంటాం. వాళ్లకు సమయం దగ్గరపడింది'అని కార్యకర్తలతో అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ సక్రమంగా లేదని రాహుల్ ఆక్షేపించారు. లక్షలాది మంది యువతను విద్యకు దూరం చేసే వ్యవస్థ నేడు అమల్లో ఉందని విమర్శించారు. ఇది విద్యా వ్యవస్థ కాదని, బహిష్కరణ వ్యవస్థ అని తప్పుపట్టారు. ఇటీవల విద్యార్థుల బృందంతో తాను జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం ఇన్‌స్టాగామ్‌లో పోస్టుచేశారు. డబ్బు, అధికారం లేకపోయినా, ఇంగ్లీష్ రాకపోయినా ఇప్పుడున్న వ్యవస్థ రెండో ఆలోచన లేకుండా యువతను బయటకు గెంటేస్తుందని పేర్కొన్నారు. దీనిని విద్యా వ్యవస్థ అని ఎలా పిలవాలని ప్రశ్నించారు.

గాంధీ, నెహ్రూ, యాదవ్‌ల నాయకత్వం మాకొద్దు

ముస్లింలు ఎవరికీ బానిసలు కాదని, సంప్రదాయ పార్టీలను అనుసరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.కొంతమంది ఇప్పటికీ ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వాలని సలహా ఇస్తున్నారని, వారిలో నెహ్రూ లేదా గాంధీ వంటి వారు పుట్టుకొస్తారని ఆశిస్తున్నారని ఒవైసీ విమర్శించారు. "ఇతరులకు మద్దతివ్వమని వారు చెబుతారు, కానీ మీరే నాయకులుగా మారాలని నేను చెబుతున్నాను. ఇదే వారికి, ఒవైసీకి ఉన్న తేడా" అని ఆయన అన్నారు. ఇతర వర్గాలతో సమానంగా ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నప్పటికీ, ప్రధాన రాజకీయ పార్టీలు ముస్లిం యువతను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని, వారికి సరైన రాజకీయ వేదికను కల్పించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముస్లిం యువత, అణగారిన వర్గాల గొంతుకను వినిపించేందుకు, వారికి రాజకీయ వేదికను అందించేందుకే ఎంఐఎం పార్టీ పనిచేస్తోందని ఒవైసీ తెలిపారు. యువత ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా, స్వతంత్రంగా తమ నాయకత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా

శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలుమూలల నుంచి అభ్యర్థులు ముందుకు రావడం ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందనడానికి నిదర్శనమని అన్నారు.ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగాయని ఆరోపించే వారు ఒక విషయం గుర్తుంచుకోవాలని లోకేశ్ హితవు పలికారు. "ఎన్నికల్లో గెలుపు క్షేత్రస్థాయిలో ఉంటుంది కానీ, పత్రికా సమావేశాల్లో కాదు. ప్రజలను ఎదుర్కోండి, ప్రజలే ఫలితాలను నిర్ణయిస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం తెలిసిందే. ఏపీవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీలోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలుమూలల నుంచి అభ్యర్థులు ఈ ఎన్నిక కోసం ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం సజీవంగా, వర్ధిల్లుతోందని చెప్పుకొచ్చారు. ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగాయని ఆరోపించేవారు.. ఒక విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల్లో గెలుపు క్షేత్రస్థాయిలో ఉంటుందని, పత్రికా సమావేశాల్లో కాదని.. ప్రజలను ఎదుర్కోండి, ప్రజలే ఫలితాలను నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు.మంత్రి నారా లోకేశ్‌తో ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా ఈరోజు (సోమవారం) సమావేశం అయ్యారు. తొలుత ఉండవల్లి నివాసానికి చేరుకున్న సీఎం లాల్దుహోమాకు లోకేశ్ స్వాగతం పలికారు. ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఏపీకి మిజోరం సీఎం వచ్చారు. లోకేశ్‌తో భేటీలో పలు కీలక అంశాలపై లాల్దుహోమా చర్చిస్తున్నారు.

బాబూ.. ఇది ప్రజాస్వామ్యం! రాజకీయ దౌర్జన్యం కాదు!

ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్‌లు వేయకుండా చేయాలని, అధికార తెలుగుదేశం పార్టీ తన గుండాలను రంగంలో దించింది. ఏపీ ప్రతిష్టను పణంగా పెట్టి మరీ ప్రభుత్వపక్షమే అరాచకాలకు దిగింది. వారు ఏకంగా వైఎస్సార్‌సీపీ లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై హత్యాయత్నానికి తెగబడ్డారంటే ఈ ఎన్నికలు ఎలా జరగబోతున్నాయో అర్థం అవుతూనే ఉంది.రాయచోటిలో అయితే వైఎస్సార్‌సీపీ ఆఫీస్‌పై దాడి చేసి నిప్పుపెట్టారు. అక్కడ ఉన్న వాహనాలను దగ్ధం చేశారు. పులివెందులలో నామినేషన్లు వేయడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీవారిపైనే లాఠీచార్జీ చేశారు. తుపాకులు పేల్చారు. పుంగనూరు మున్సిపాల్టీలో నామినేషన్ వేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా మిథున్ వెళుతున్నప్పుడు టీడీపీ రౌడీలు కర్రలు, కత్తులు, రాళ్లతో దాడి చేశారు. వైఎస్సార్‌సీపీవారి వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడి జరిగే అవకాశం ఉందని తెలిసినా, పోలీసులు చేష్టలుడిగి ప్రేక్షకపాత్ర పోషించారంటే ఆ వ్యవస్థ ఎంతగా పతనం అయింది తెలుస్తుంది.వాహనాలను ధ్వంసం చేసి తిరగవేశారంటే ఏమనుకోవాలి. ఎన్నికల అధికారి కార్యాలయం వద్ద గందరగోళం సృష్టించబోయిన సమయంలో మాత్రం పోలీసులు గాలిలో కాల్పులు జరిపారట. ఈ మొత్తం ఉదంతాన్ని చూస్తే మిథున్ రెడ్డిపై దాడి చేయాలని ప్లాన్ చేసుకున్నట్లు కనిపిస్తుంది. దానికి పోలీసులు సహకరించారన్న ఆరోపణలు వస్తున్నాయి. మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్లు వేయబోతున్నారని తెలిసినా, పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదంటేనే అసాంఘీక శక్తులతో కుమ్మక్కయ్యారన్న విమర్శలకు ఆస్కారం ఏర్పడింది.చంద్రబాబు, లోకేష్‌ల సూచనలతోనే టీడీపీ గూండాలు ఇలా విజృంభిస్తున్నారని మిథున్ రెడ్డి తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు సరిగ్గా పుంగనూరు వద్దే ఆనాటి విపక్షనేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలోనే ఆ పార్టీ కార్యకర్తలనండి, గూండాలనండి అప్పుడు కూడా విధ్వంసం సృష్టించారు. టీడీపీ వారు విసిరిన రాళ్లతో పోలీసులు గాయపడ్డారు. ఒక కానిస్టేబుల్ కన్ను కూడా పోయింది. పోలీసు వాహనాన్ని సైతం ధ్వంసం చేసి నిప్పుపెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆ అరాచకం చేయగలిగిన పార్టీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇలాకాకుండా మరొలా ఎలా ప్రవర్తిస్తుందన్న చర్చ సహజంగానే వస్తుంది.

అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి 60 శాతం స్థానాల్లో పోటీ చేస్తాం

50 నుంచి 60 శాతం సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అరకులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగబాబు, పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీకి అరకు ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, గిరిజనుల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాయలతో పవన్ పునాదులు వేశారని గుర్తుచేశారు. గిరిజనుల పురోగతికి ఇంకా ఎంతో చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో, ఏజెన్సీ ప్రాంతంలోని సీట్లపై నాగబాబు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ప్రకటనతో ఏజెన్సీలో సీట్ల పంపకాలపై జనసేన తన వైఖరిని పరోక్షంగా స్పష్టం చేసినట్లుగా భావిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో అల్లూరి ఏజెన్సీ నుంచి సుమారు 50 నుంచి 60 శాతం వరకు సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ఎమ్మెల్సీ నాగబాబు (చీఘ్రుఘ్రుఎబ) స్పష్టం చేశారు. అరకులోయలో ఈరోజు (సోమవారం) జనసేన పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు పలు కీలక అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. అరకు ప్రాంతంపై జనసేన పార్టీకి ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడించారు.గిరిజనుల కష్టాలు తీర్చేందుకు జనసేన పార్టీ కృషి చేస్తోందని నాగబాబు తెలిపారు. ఈ ఏజెన్సీపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక శ్రద్ధ ఉందని చెప్పుకొచ్చారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం పవన్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.

ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' సందర్శన:

కమిషనరేట్ ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి యాచారం మండలం మంగళితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శిస్తారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహించబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడను న్నారు. అక్కడి నుంచి ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకుని పనులపై సమీక్షించనున్నట్లు తెలుస్తోంది .ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఫ్యూచర్ సిటీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఆ తరువాత యాచారం మండలం మంగళితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయుఎం) క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శిస్తారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహించబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకుని పనులపై సమీక్షించనున్నారుతెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతి ఇచ్చింది. తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 పోస్టులను భర్తీచేయనుంది.నాదర్గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా.. హైదరాబాద్ శివారులోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన దాండియా వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ దీపాలతో అలంకరించిన భారీ ఆర్చ్ ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థిని నారాయణదాసు సోనా (18) మృతి చెందగా.. మరో 14 మంది విద్యార్థులు గాయపడ్డారు. మృతురాలి సోదరి మీనా కూడా ఈ ఘటనలో గాయపడినట్లు సమాచారం.ప్రమాద నేపథ్యంలో ఎంవీఎస్ఆర్ కాలేజీ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి.. ఘటనాస్థలికి ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. వేడుకల నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. భారీ ఆర్చ్ ఏర్పాటులో భద్రతా ప్రమాణాలు పాటించారా, తగిన అనుమతులు తీసుకున్నారా అనే కోణంలో ఆదిభట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఈవెంట్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం, యాజమాన్యం మరియు నిర్వాహకుల నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతోంది.సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు.గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షను నిరోధించేలా ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు' ముసాయిదాను మూడు నెలల్లో సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ముసాయిదాను సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని సూచించారు. తెలంగాణ సచివాలయంలో శుక్రవారం భట్టి విక్రమార్క అధ్యక్షతన బిల్లుపై క్యాబినెట్ సబ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. బిల్లు రూపకల్పన విధానం, కమిటీ ఏర్పాటు, న్యాయపరమైన అంశాలు, వివిధ వర్గాలతో సంప్రదింపులపై చర్చించారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యారంగ నిపుణుల అభిప్రాయాలను సేకరించి ముసాయిదా రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. బిల్లు రూపకల్పనకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని, న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని ఆదేశించారు. విద్యాశాఖ, హోంశాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపైనా పరిశీలన జరపాలని చెప్పారు.

దావూద్ ఇబ్రహీం ఎక్కడో ఉండి నేరసామ్రాజ్యం నడిపిస్తుంటాడు.. ఇతడు కూడా అంతే!

"ఈరోజు టీవీలో చూశాను. మేం రోడ్లు వేస్తే, ఆ రోడ్డును ట్రాక్టర్‌తో దున్నేశారు. ఇది భరించలేక చేస్తున్నారా, లేక ఉన్మాదమో, పైశాచిక ఆనందమో నాకు అర్థం కావడం లేదు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు ఓవైపు తాము అభివృద్ధి, జవాబుదారీ పాలన అందిస్తుంటే, మరోవైపు కొందరు విధ్వంసానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం 55 రకాల సేవలను అందిస్తోందని, ఆర్టీసీ బస్సులు, ఆసుపత్రులు, అన్నా క్యాంటీన్లు, రేషన్ షాపుల వరకు ప్రతి సేవపైనా ప్రజల అభిప్రాయం తీసుకుంటున్నామని తెలిపారు. ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరించి, అధికారుల పనితీరును సమీక్షిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో అధికారుల ముందే వారి పనితీరుపై ప్రజల అభిప్రాయాలను చదివి వినిపిస్తూ, తప్పు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నామని, ఇంతకంటే జవాబుదారీతనం ఎక్కడా ఉండదని స్పష్టం చేశారు.రాజకీయ విధ్వంసం కారణంగా కోల్పోయిన 'బ్రాండ్ ఏపీ'ని మళ్లీ పునరుద్ధరించి, పెట్టుబడులకు రాష్ట్రాని నంబర్ వన్ గమ్యస్థానంగా తీర్చిదిద్దామని చంద్రబాబు అన్నారు. గత రెండున్నర ఏళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఇవి పూర్తయితే 20 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమానికి నాంది పలికామని, దీనివల్ల కరవు పరిస్థితుల్లోనూ నీటి సమస్య ఉండదని చెప్పారు.మెగా డీఎస్సీ విషయంలో ప్రతిపక్షాలు వ్యవహరించిన తీరును చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "పేద పిల్లలకు ఉద్యోగాలు రాకుండా ఉండేందుకు సుమారు 200-300 సార్లు కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూశారు. మేం పట్టుబట్టి ఉద్యోగాలు ఇస్తే, మాపైనే ఆరోపణలు చేశారు. నిజం నిప్పు లాంటిది. దానితో ఆడుకుంటే మసైపోతారే తప్ప నిలవలేరు" అని హెచ్చరించారు. ఒకప్పుడు ఎడారిగా మారుతుందనుకున్న రాయలసీమ, నేడు తమ ప్రభుత్వ కృషితో 'రాయలసీమ రైజింగ్'గా ఎదుగుతోందని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.ఎక్కడున్నాడో తెలియకుండా దావూద్ ఇబ్రహీం తన మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తుంటాడని, ప్రస్తుతం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు కూడా అదే తరహాలో బెంగళూరులో ఉంటూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గొడ్డలి పార్టీ మాత్రం ఇప్పటికీ వినాశనానికే పనిచేస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. కొలంబియాకు చెందిన డ్రగ్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ మనస్తత్వం, గొడ్డలి పార్టీ అధ్యక్షుడి మనస్తత్వం ఒకటేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, ప్రస్తుత ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని అన్నారు. ఈ మేరకు కొన్ని వీడియోలను సీఎం మీడియాకు ప్రదర్శించారు. గొడ్డలి పార్టీ నేరస్థులను తయారు చేసే ఫ్యాక్టరీలా మారిపోయిందని, హింస ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ధ్వజమెత్తారు. "గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. పులివెందులలో కనీసం నామినేషన్ వేయనీయని పరిస్థితి కల్పించారు. కానీ నేడు కుప్పం, పిఠాపురం, పులివెందులలో కూడా వైసీపీ సహా అన్ని పార్టీలు స్వేచ్ఛగా నామినేషన్లు వేశాయి. ఇదే ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి ఉన్న తేడా" అని చంద్రబాబు వివరించారు.గతంలో అధికార దుర్వినియోగంతో స్థానిక ఎన్నికల్లో అడ్డగోలుగా ఏకగ్రీవాలు చేయించుకున్నారని సీఎం ఆరోపించారు. వారి హయాంలో 24 శాతం ఎంపీటీసీ, 19 శాతం జెడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయని, అదే 2014లో తమ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీ ఏకగ్రీవాలు 2 శాతం, జెడ్పీటీసీలు కేవలం 0.09 శాతంగానే ఉన్నాయని గణాంకాలతో సహా వివరించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ఇళ్లల్లో దొంగతనంగా మద్యం బాటిళ్లు పెట్టించి, వారిని అనర్హులుగా ప్రకటించేందుకు ప్రత్యేక చట్టం కూడా తెచ్చారని గుర్తుచేశారు.హింస ఏ రూపంలో ఉన్నా అభివృద్ధికి ఆటంకమని చంద్రబాబు అన్నారు. "ఫ్యాక్షనిజం కారణంగా రాయలసీమ 70 ఏళ్లు నష్టపోయింది. నక్సలిజం వల్ల ఎందరో మంచి నాయకులను కోల్పోయాం. నాడు నక్సలిజం వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని మేం పిలుపునిస్తే, సీతక్క వంటి వారు రాజకీయాల్లోకి వచ్చారు. హింసను నా జీవితంలో ఎప్పుడూ ప్రోత్సహించలేదు.. నా జీవితంలోనూ హింస లేదు.. కానీ నేరస్థులను, రౌడీలను చూసి పారిపోను. వారిని అణచివేస్తే కక్ష పెట్టుకుంటారని తెలుసు, కానీ ఆ బెదిరింపులకు భయపడను" అని స్పష్టం చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఆ నెపాన్ని తనపై నెట్టారని, ఇప్పుడు కూడా గొడ్డలి పార్టీ చేస్తున్న హింసకు తనను బాధ్యుణ్ణి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.రాబోయే 20 ఏళ్లు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమని, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిగా ప్రజలకు వాస్తవాలు వివరించడం తన బాధ్యత అని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు, హింసను అరికట్టేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమన్వయంతో వెళ్లాలని సూచించారు. నామినేషన్లకు కూటమి నేతలు అభ్యర్థులతో కలిసి వెళ్లాలని చెప్పారు. శుక్రవారం జరిగిన ఘటనల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే స్థానిక ఎన్నికల టికెట్ల కేటాయింపులో చాలా మంది అభ్యర్థులు, కార్యకర్తలు నిరాశ చెందుతున్నారు. కూటమి పొత్తులో భాగంగా మూడు పార్టీలలో ఒకరికి టికెట్ కేటయించడం వల్ల మిగితా వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల రెబల్స్ గా బరిలో దిగుతున్నారు.

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి

ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ.4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి, నిందితులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆ మొత్తాన్ని వారి నుంచే రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. నిందితులను ఈరోజు సాయంత్రంలోగా అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు ఉప డిప్యూటీ సీఎంకు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వారి వివరాలను ప్రజలందరికీ తెలిసేలా బహిర్గతం చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.పల్లె పండుగ రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని హుకుం జారీ చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య పల్లెపండుగ కార్యక్రమం ద్వారా నిర్మించిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం సీరియస్ అయ్యారు.ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ రోడ్డు ధ్వంసం, తదుపరి చర్యలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజినీరింగ్ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈరోజు (సోమవారం) సమీక్షించారు. వారం రోజుల క్రితం పల్లెపండుగ 3.0 ద్వారా రూ. 4.75 కోట్లతో నిర్మించిన రోడ్డును సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి సాయంతో 100 మీటర్ల మేర ట్రాక్టర్‌తో దున్నేసినట్లుగా తన దృష్టికి వచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇవాళ సాయంత్రంలోపు వారిని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు.ఆయన ఆరోపించారు. దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. తమ పార్టీ నేతలపై కేసులు పెడుతున్నారని సజ్జల మండిపడ్డారు. టీడీపీ నేతలు, కార్యకర్తలకు పోలీసులు అనుకూలంగా పని చేస్తున్నారని, వైసీపీ వారిని మాత్రం తరిమి కొడుతున్నారని వ్యాఖ్యానించారు.

ఇప్పుడు అలాంటి చర్య ఒక్కటైనా ఉందా? తక్షణమే కేంద్ర పారా మిలటరీ బలగాలు దించాలి

చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా.. అంతిమ విజయం మంచినే వరిస్తుందన్నారు."ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలనీ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలనీ.. ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను" అని వైఎస్ జగన్ తెలిపారు. నామినేషన్ వేసే అవకాశం కల్పించడం ఎస్ఈసీ కనీస బాధ్యత. రాష్ట్రంలో ఎన్నికలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే పోలింగ్ దగ్గర నుంచి 7సీ ఫారం తీసుకునే వరకు మొత్తం లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంచాలి. చంద్రబాబు ప్రభుత్వంపై మాకు నమ్మకం లేదు. ఎన్నికల తర్వాత బ్యాలెట్ బాక్సులను మార్చేసే అవకాశం ఉంది. అందుకే బ్యాలెట్ బాక్స్‌లను ఉంచే స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి కూడా లైవ్ వెబ్ కాస్టింగ్ కల్పించాలి. -- వైఎస్ జగన్ 'ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు, నామినేషన్ వేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.. దీన్ని కాపాడాల్సిన ధర్మం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌పై (ఎస్ఈసీ) ఉంది. నామినేషన్లు వేస్తానని వచ్చిన వాళ్ల చేత నామినేషన్లు వేయించలేకపోతే పోయేది ఎస్ఈసీ పరువే. పోలీసులు రక్షణ ఇచ్చి అందరి చేత నామినేషన్లు వేయించేలా చర్యలు తీసుకోవాలి.' అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చంద్రబాబుకు ప్రైవేటు వాచ్‌మెన్‌లా పని చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల నామినేషన్లలో జరుగుతున్న అరాచకాలపై ఆదివారం మధ్యాహ్నం ఆయన విజయవాడలో ఎస్ఈసీ కార్యాలయంలో ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా చోటు చేసుకుంటున్న దౌర్జన్యాలు, టీడీపీ శ్రేణుల హింసాకాండ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై అక్రమ కేసులు, అరెస్టులు, నామినేషన్ పత్రాలను చించివేసిన ఘటనలు.. పుంగనూరులో వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత పీవీ మిథున్‌రెడ్డిపై హత్యాయత్నం, పులివెందులలో పోలీసుల బాష్పవాయువు ప్రయోగం, గాలిలోకి కాల్పుల ఘటనలపై ఎస్ఈసీకి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్ఈసీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. డీజీపీ, ఐజీ, డీఐజీ ఇలా అందరూ ఒక మాఫియాలా ఏర్పడి ఎన్నికలు నిర్వహిస్తున్నారని చెప్పారు. నిబంధనల ప్రకారం రెండేళ్లకు ఒకసారి కీలక అధికారులను బదిలీ చేయాల్సి ఉన్నా, అలా చేయకుండానే రెండున్నరేళ్లుగా మాఫియాలా ఉన్న అధికారులతోనే ఎస్ఈసీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఎత్తి చూపారు. చివరకు డీఐజీ కోయ ప్రవీణ్ వంటి వాళ్లు వెన్నుపోటు పార్టీ కార్యకర్తల్లా మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే పోలింగ్ దగ్గర నుంచి 17సీ ఫారం తీసుకునే వరకు మొత్తం లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వంపై తమకు నమ్మకం లేదని, ఎన్నికల తర్వాత బ్యాలెట్ బాక్సులను మార్చేసే అవకాశం ఉందని.. అందుకే బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి లైవ్ వెబ్‌కాస్టింగ్ కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..'ఇవాళ ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠను కలిసి స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛగా నిర్వహించాలని గట్టిగా డిమాండ్ చేశాం. ఒక స్టేట్ ఎలక్షన్ కమిషనర్‌గా నిష్పక్షపాతంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన బాధ్యత ఉంది. ఈ వ్యవస్థను ఏ ఒక్కరి స్వార్థం కోసం కూడా ఫణంగా పెట్టకూడదన్న అంశాన్ని కమిషనర్‌కు స్పష్టంగా నొక్కి చెప్పాం. మాకు అందిన సమాచారం మేరకు దాడులకు సంబంధించిన తాజా పరిస్థితులతో కూడిన జాబితాను ఆయనకు అందజేశాం.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.గత ఆరు రోజులుగా చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత సమ్మె శిబిరానికి విచ్చేసి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారిని త్వరితగతిన రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు బడితల రమేష్, ఉపాధ్యక్షులు రఘురాం, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రవీణ్, జగదీష్, మీడియా ఇన్‌చార్జ్ రాజు, విజయ్, వందన, దీప్తి, రామ్మూర్తి, ఫార్మసీ ఆఫీసర్ సుమన్, పార్వతి, కృష్ణవేణి, చిత్ర తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని విమర్శించారు.

అనంత సూర్య తెలుగువార

వైసీపీకి షాక్.. రాప్తాడు టీడీపీలోకి ముమ్మరంగా వలసలు

అనంతపురం, అక్టోబర్ 19 అనంత సూర్య : రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల సమరానికి టీడీపీ సరికొత్త వ్యూహాలతో దూసుకుపోతోంది. కేవలం అభ్యర్థుల ఎంపికకే పరిమితం కాకుండా, వైసీపీకి గట్టి షాక్ ఇస్తూ ముందుకు సాగుతోంది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో సోమవారం అభ్యర్థుల ఎంపికతో పాటు వైసీపీ నుంచి భారీ చేరికలు కూడా జరిగాయి. కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు గుజ్జల సురేష్, వినోద్ కుమార్, చిన్న నారాయణ, మధుసూదన్, భాస్కర్ లతో పాటు మరో 25మంది క్రీయాశీలక కార్యకర్తలు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. స్థానిక వైకాపా నాయకుడు సుధాకర్,



ముక్తాపురం పంచాయతీ తెలుగుదేశం నేతల సమక్షంలో తరలివచ్చిన వైసీపీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. మరోవైపు అభ్యర్థుల ఎంపికలో భాగంగా ఇవాళ రాప్తాడు మండలంతో పాటు అనంతపురం రూరల్ లోని ఒక ప్రధాన క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీ స్థానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గం అంతటా ఏకపక్షంగా క్లీన్ స్వీప్ చేయడమే టార్గెట్‌గా ఈ సమీక్ష సాగింది. సామాజిక సమీకరణాలు, రిజర్వేషన్లతో పాటు స్థానికంగా ప్రజల్లో గట్టి పట్టున్న నాయకులను, కార్యకర్తల మద్దతు ఉన్నవారినే బరిలోకి దించుతున్నట్లు ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. స్థానిక నాయకత్వం పూర్తి సమ్మతితోనే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

లక్ష్మీనగర్‌లో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం



అనంతపురం, అనంత సూర్య: అనంతపురం నగరంలోని లక్ష్మీనగర్ 48వ వార్డులో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల తరఫున సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి చాపల సంగీత, కూటమి మేయర్ అభ్యర్థి కోట్ల అజేష్ యాదవ్‌లకు మద్దతుగా చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు లక్ష్మీనగర్‌లో ఇంటింటికి వెళ్లి అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, సంఘు తేజస్విని, చాపల హరి, మారుతి గౌడు, వన్నూరుతో పాటు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ దసరా శుభాకాంక్షలు

- జిల్లా పోలీస్ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ

పుట్టపర్తి, అనంత సూర్య: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్, జిల్లా ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, పోలీసు అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తన సతీమణి ధరణ్యతో కలిసి సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ నిర్వహించారు. తొలుత దుర్గాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం పోలీసు ఆయుధాగారంలోని ఆయుధాలకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు. విజయదశమి ప్రతి



ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని, జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత



సురానా, ఐపీఎస్, ఏఓ వేణుగోపాల్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ రాఘవన్, ఆర్ఐలు వలి, మహేష్, ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐ ప్రదీప్ సింగ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన టి. రంగయ్య సస్పెండ్



అనంతపురం అనంత సూర్య: పార్టీ రాజకీయ నిర్ణయాలకు, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన తాడిపత్రి పట్టణానికి చెందిన టి. రంగయ్యను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా కార్యదర్శి వర్గం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పాలెం నారాయణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తోందని పాలెం నారాయణస్వామి పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని, పార్టీ సభ్యత్వంలో కొనసాగుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని ఉపేక్షించబోమని తెలిపారు. టి. రంగయ్యపై సస్పెన్షన్ నిర్ణయం నేపథ్యంలో ఇకపై ఆయన నిర్వహించే రాజకీయ కార్యక్రమాలకు సీపీఐకి ఎలాంటి సంబంధం ఉండదని పాలెం నారాయణస్వామి స్పష్టం చేశారు. పార్టీ విధానాలకు కట్టుబడి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకులు, కార్యకర్తలతో పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

పల్లె నుంచి పట్టణం వరకు ప్రగతి చూపడమే మన లక్ష్యం

అనంతపురం, అక్టోబర్ 19 అనంత సూర్య : 2024 ఎన్నికల్లో ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆమె 'చెప్పాం.. చేస్తున్నాం' అనే ప్రగతి నివేదిక కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణం కింద 1,707 ఇళ్ళు, 4,334 మందికి ఇంటి స్థలాలు, 2,475 తాగునీటి కనెక్షన్లు, 13,261 విద్యుత్ కనెక్షన్లతో పాటు 7,260 మందికి నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. మౌలిక వసతుల పరంగా నియోజకవర్గంలో 149 కి.మీ. ఇంటి ముందు రోడ్లు, 46 కి.మీ. ప్రధాన రహదారులు, 12 కి.మీ. డ్రైనేజీ పనులతో పాటు కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో రాప్తాడు నియోజకవర్గం అగ్రగామిగా ఉందంటూ---ఎన్టీఆర్ భరోసా



పింఛన్ల కింద రూ. 624.68 కోట్లు, తల్లికి వందనం ద్వారా రూ. 147.75 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ. 136.98 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశామని సునీత తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గంలో 4.60 లక్షల అన్న క్యాంటీన్ భోజనాలు, దీపం 2.0 కింద 97,123 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగిందని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా సాగుతోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చామో, ఆ హామీలను నూటికి నూరు శాతం తప్పకుండా అమలు చేసి చూపిస్తున్నామని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను వివరించారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత, మహిళా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వంటి 34 ప్రత్యేక విభాగాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి సదస్సులు నిర్వహించాలన్నారు. ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి స్థానిక సంస్థల ఓటర్ల మద్దతు కోరుతూ ఒక వీడియో రికార్డ్ చేయాలన్నారు. ఐటీ టీమ్ ఆధ్వర్యంలో 'మై టీడీపీ' యాప్ ద్వారా ఈనెల 27 వరకు జరిగే ఇంటింటి ప్రచారాన్ని, ప్రజల స్పందనను, లబ్ధిదారుల టెస్టిమోనియల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ప్రచారాన్ని పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే సునీత తెలిపారు..

వైసీపీ నాయకుల చేతిలో కార్యకర్తలు బలిపశువులు కావద్దు - టీడీపీ నేత బీటెక్ రవి హెచ్చరిక



కడప అక్టోబర్ 19: స్థానిక సంస్థల నామినేషన్ల కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, పోలీసుల లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగంపై తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పులివెందులలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, సంస్కృతికి ప్రాధాన్యమిస్తుందని, తమకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషాలు లేవని తెలిపారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని పదవులు అనుభవించిన వైసీపీ నాయకులు నేడు కేవలం 11 స్థానాలకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. గత 40 ఏళ్లుగా టీడీపీ కార్యకర్తలు ఎన్నో అన్యాయాలను ఎదుర్కొంటూ, ఆస్తులు కోల్పోయినా పార్టీ జెండాను మోశారని గుర్తుచేశారు. తన ప్రాణం ఉన్నంతవరకు ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. వైసీపీ కార్యకర్తలు ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల మాటలు నమ్మి రాజకీయ పావులుగా మారవద్దని, బలిపశువులు కావద్దని హెచ్చరించారు. వారి స్వార్థ రాజకీయాల కారణంగానే ప్రశాంతంగా ఉండే పులివెందులలో బాష్పవాయువు ప్రయోగం, 560 మందికి పైగా కార్యకర్తలపై కేసుల నమోదు వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బీటెక్ రవి పిలుపునిచ్చారు.

యాడికి పెద్దమ్మ తల్లి గుడిలో చండీ హోమంలో పాల్గొన్న

మాజీ ఎంపీపీ బొంబాయి ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు

యాడికి అనంత సూర్య ప్రతినిధి అక్టోబర్(19) : నవరాత్రి సందర్భంగా చండీ



హోమం కార్యక్రమంలో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు ఈరోజు యాడికి మండల కేంద్రంలోనీ స్థానిక పెద్దమ్మ గుడి దగ్గర నవరాత్రి సందర్భంగా చండీ హోమం మరియు పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దంపతులు బొంబాయి ఉమాదేవి గారు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు గారు,ఆయన కుమారులు కృష్ణ కళ్యాణ్ బాబు,పెద్దమ్మ గుడి కమిటీ సభ్యులు, తదితరులు....

నవరాత్రుల తొమ్మిదవ సందర్భంగా భవాని దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



యాడికి అనంత సూర్య ప్రతినిధి అక్టోబర్(19) : యాడికి శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు భవానీ దేవి అలంకరణ నిర్వహించారు మహా పూర్ణాహుతి రక్ష విముక్తి కలిసా విసర్జన కూష్మాండ బలి వంటి కార్యక్రమాలు నిర్వహించి మహా మంగళారతులు సమర్పించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం బంగారు బాల ఆదిత్య పవన్ రాజేష్ పేర్కొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ విజయదశమి శుభాకాంక్షలు


పుట్టపర్తి, అనంత సూర్య: శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, విజయాలను నింపాలని ఆకాంక్షించారు. శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రజలందరూ



కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పాలనా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళదాం..

- బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం.. అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్దాం
- గత వైసీపీ ప్రభుత్వంలో నగరంలో చేసిన అభివృద్ధి అందరికీ తెలిసిందే..
- కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం..
- నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక
- పలువురిని కలిసిన వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్



అనంతపురం, అక్టోబర్ 19 అనంత సూర్య :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్టూరు రమేష్ గౌడ్.. నగర అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. నగరంలోని సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలు వైసీపీకి పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

బీసీ బిడ్డగా ప్రజల ముందుకు :

తాను బీసీ బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నానని, మీ ఆశీర్వాదం, విశ్వాసం తనకు అత్యంత ముఖ్యమని రమేష్ గౌడ్ అన్నారు. పార్టీ అధిష్టానం తనపై నిర్ణయించిన నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపి, మేయర్‌గా ఎన్నికైతే అందరి కోసం పని చేస్తానని ప్రకటించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు :

ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే నగర అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని 62 డివిజన్లలో వైసీపీ విజయం సాధించడమే తమ లక్ష్యమని, దీని ద్వారా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగల మని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ లభవృద్ధిని గుర్తు చేస్తూ :

గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసిందే నని రమేష్ గౌడ్ అన్నారు. ఆ అనుభవంతోనే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే నగరానికి మరింత సమగ్ర మైన అభివృద్ధి అందుతుందని ఆయన విశ్వసిస్తు న్నారు.

పలువురి మద్దతు :

రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి మద్దతుగా పలువురు నేతలు, కార్యకర్తలు ముందుకు వచ్చారు. అలాగే విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కూడా ఆయన విజయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. మేయర్ స్థానానికి ఈసారి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నిక జరుగుతుండగా, వైసీపీ తరపున బీసీ రమేష్ గౌడ్ పోటీ చేస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆయన ప్రచారాన్ని మరింత తీవ్రంగా కొనసాగిస్తున్నారు.

నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

నగరంలోని 27, 29 డివిజన్ల పరిధిలోని నవోదయ కాలనీకి చెందిన ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి నేతృత్వంలో మొత్తం 50 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వారు పార్టీ కంచంలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్టూరు రమేష్ గౌడ్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి తోపాటు పార్టీ నేతలు పాల్గొని కొత్తగా చేరిన వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు వైసీపీ విధానాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి తోడ్పడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి మాట్లాడుతూ.. తమ కాలనీ ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన సేవలు గుర్తుంచుకుని వారు పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి చిట్టూరు రమేష్ గౌడ్, పార్టీ నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు అందజేసి ఘనంగా స్వాగతించారు.

రమేష్ గౌడ్‌కు ఎర్రిస్వామి రెడ్డి ఆత్మీయ పలకరింపు :



అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ పీఠానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్టూరు రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డిని వారి నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ ఆత్మీయంగా పలకరించుకుని, అనంతపురం నగర అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. నగరంలో నీటి సమస్యలు, రోడ్ల నాణ్యత, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, యువత, మహిళల సంక్షేమం వంటి ప్రజా సమస్యలపై రమేష్ గౌడ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. మేయర్‌గా ఎన్నికైతే అనంతపురం నగరాన్ని అందమైన, పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎర్రిస్వామిరెడ్డి రమేష్‌గౌడ్ అభ్యర్థిత్వాన్ని స్వాగతించి, ప్రజల కోసం నిస్వార్థ సేవ చేయాలని సూచించారు. నగర ప్రజల అవసరాలను దగ్గరగా గమనించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆయన సలహా ఇచ్చారు.

రమేష్ గౌడ్‌కు వైసీపీ నాయకుల ఆదరణ



అనంతపురం నగర పాలక సంస్థ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మేయర్ అభ్యర్థి విజయానికి తమవంతు కృషి చేస్తామని, పార్టీ విజయం కోసం సమష్టిగా పని చేస్తామని ప్రకటించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్‌గౌడ్‌కు లభించిన అవకాశం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి విజయం సాధించేలా అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అనంతపురం నగరానికి అవసరమైన అభివృద్ధి చర్యలు చేపడతానని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించడం, నగరాభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన లక్ష్యమని వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ప్రజలకు పార్టీ అభిప్రాయాలను విశ్వసనీయంగా చేర్చాలని కోరారు. వైఎస్సార్సీపీ నాయకత్వం ఆదేశాల మేరకు అందరూ ఐక్యంగా నిలిచి పనిచేస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

స్థానిక నాయకులతో సమావేశం :

అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్.. ప్రసన్నాయనపల్లి మాజీ సర్పంచ్ మహానంద రెడ్డి, ఇండియన్ డ్రైవింగ్ స్కూల్ బాబు, వారి మిత్రబృందాన్ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో పాల్గొన్న మహానంద రెడ్డి, బాబు, వారి మిత్రబృందం రమేష్ గౌడ్ నాయకత్వానికి పూర్తి మద్దతును ప్రకటించారు. అనంతపురం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం, ప్రజలకు సమస్యారహిత పరిపాలన అందించడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అందరూ అభిప్రాయపడ్డారు.

అమ్మవారి ఆశీస్సులు పొందిన రమేష్ గౌడ్



నగరంలోని 4వ రోడ్డు నడిమివంక సమీపంలో ఉన్న శ్రీ గంగాభవాని దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి, దివ్య ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో వడ్డే గోపాల్, వాసగిరి నాగరాయల్, కురవ భార్గవ్ తదితరులు మేయర్ అభ్యర్థితో కలిసి పాల్గొన్నారు. అందరూ అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు చేసి, నగర ప్రజల సంక్షేమం, పార్టీ విజయం కోసం ప్రార్థనలు చేశారు.

'చవ్వా'ను కలిసిన రమేష్ గౌడ్



నగరపాలక సంస్థ వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చవ్వా రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్ తనకు ఆశీస్సులు అందించాలని, ఎన్నికల్లో విజయం సాధించేందుకు సహకరించి, పార్టీ విజయానికి తమవంతు కృషి చేయాలని చావ్వ రాజశేఖర్ రెడ్డిని కోరారు. నగర అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు సీనియర్ నేతల ఆశీర్వాదం





నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పార్టీ సీనియర్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మాజీ ఏపీఎస్ఐడీసీ రాష్ట్ర చైర్మన్ నల్లపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుబ్బారెడ్డిని కలిసి వారి ఆశీర్వాదాలు అడిగారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల పరిస్థితి, పార్టీ బలోపేతం, విజయానికి అవసరమైన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా తనకు అండగా నిలిచి, పార్టీ విజయానికి తోడ్పడాలని రమేష్ గౌడ్ వారిని విజ్ఞప్తి చేశారు. సీనియర్ నేతలు రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించారు. అనంతపురం నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అతను చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థిగా రమేష్ గౌడ్ ఎంపికతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందని, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు ఏకమై పని చేయాలని వారు అభిప్రాయపడ్డారు. అనంతపురం నగరంలోని 62 డివిజన్లలో పార్టీకి విజయం సాధించడమే లక్ష్యమని రమేష్ గౌడ్ తెలిపారు.

అనంత సమక్షంలో వైసీపీలోకి చేరిన టీడీపీ మైనార్టీ నాయకుడు కెఎం.ముక్తియార్



నగరంలోని టీడీపీ నుండి వైయస్సార్‌సీపీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని 14వ డివిజన్ బూత్ ప్రెసిడెంట్ కెఎం.ముక్తియార్, ఆయన అనుచరులు, కుటుంబసభ్యులతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరిని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ అభ్యర్థి సీ.రమేష్‌లు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెఎం. ముక్తియార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు చేసింది శూన్యమని, జగన్మోహన్ రెడ్డితోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని చెప్పారు. కెఎం. ముక్తియార్‌తో పాటు ఈడిగ రామకృష్ణ, జి.రాజ్ కుమార్, మాధవ, రాఘవ, బాషా, శర్మన్, సలీమ్, షఫీ, జావిద్, బాషా మదీనా, ఎం.షఫీ, రియానా, నూర్ జహాన్, గౌసియా, బి.లక్ష్మమ్మ, ముస్లిం మైనారిటీలు చేరారు.

నగర ప్రచార భేరి మోగించిన కూటమి

- 48వ డివిజన్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్
- జగన్‌పై విరుచుకపడ్డ.. మంత్రి సత్యకుమార్
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కచ్చితంగా తెస్తామన్న దగ్గుపాటి
- వైసీపీ ఓటు వేసి మోసపోవద్దన్న అజేష్ యాదవ్

అనంతపురం, అక్టోబర్ 19 అనంత సూర్య :

నగరంలో కూటమి పార్టీల నాయకులు మున్సిపల్ ఎన్నికల ప్రచార భేరిని మోగించారు. బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ తరుపున మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా 48వ డివిజన్ లక్ష్మి నగర్ రామాలయంలో ప్రత్యేక పూజల తర్వాత ప్రచార పర్వం ప్రారంభమైంది. మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డిలు సంయుక్తంగా ఇంటింటికీ తిరుగుతూ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్, కార్పొరేటర్ అభ్యర్థి సంగీతలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత వైఎస్ జగన్‌కు లేదని మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. గతంలో తాము చేసిన అరాచకాలను మర్చిపోయి, ఇప్పుడు కావాలనే కవ్వింపు చర్యలకు దిగుతూ రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలవడం అసాధ్యమని తెలుసుకునే జగన్ గొడవలు సృష్టిస్తున్నారని, రాష్ట్రంలో గంజాయి



బ్యాచ్‌లను తీసుకొచ్చింది ఆయనేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతతను, అభివృద్ధిని, ఉపాధిని కోరుకుంటున్నారని రాయలసీమలో సాగునీరు, తాగునీరు అందుతూ శాంతిభద్రతలు బాగుండడం చూసి ఓర్వలేకే జగన్ కుట్రలను చేస్తున్నారన్నారు. ఎన్నికల కమిషన్ కు, గవర్నర్ కు ఫిర్యాదులు చేసి మళ్లీ వారినే విమర్శిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రైవేట్ గన్‌మెన్‌లను అనుమతించరనే కనీస అవగాహన లేకుండా ఈసీ, గవర్నర్‌లపై బురదజల్లుతున్నారని విమర్శించారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి లాంటి వారిని అంతమొందించేందుకు పంజాబ్ నుంచి కిరాయి ముఠాలను తెప్పించారని, మళ్లీ ఫ్యాక్షన్ కక్షలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. జగన్ తన ద్వంద్వ వైఖరిని విడనాడి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాజకీయంగా భూస్థాపితం కాక తప్పదని మంత్రి హెచ్చరించారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ ఇంజన్ సర్కార్ వేగంగా దూసుకు పోతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత రెండున్నరేళ్లలో రూ.1300 కోట్లతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రూ.300 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల వంటి మౌలిక వసతులు కల్పించామని వివరించారు. 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తున్నట్లు తెలి పారు. నగరంలో గతంలో హామీ ఇచ్చిన విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలంటే కేంద్ర, రాష్ట్రాల నుంచి నిధులు సాధించగల బీజేపీ అభ్యర్థులైన అజేష్‌ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

గెలిచిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెస్తాం.. అజేష్ యాదవ్

బీసీ, బడుగు, బలహీన వర్గానికి చెందిన సామాన్య మధ్యతరగతి యువకుడైన తనకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సత్యకుమార్, మాధవ్‌లకు అజేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో యువతను రౌడీయిజం, గంజాయి, ఇసుక దందాల వైపు నడిపించి వారి జీవితాలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో యువతకు రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యత లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం నగరాన్ని పరిశుభ్రంగా మార్చడమే తన లక్ష్యమని, తాము అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ చేపల హరి, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్‌లు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రమేష్ గౌడ్‌ను గెలిపించుకుందాం

వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల మూర్తి పిలుపు

అనంతపురం, అక్టోబర్ 19 అనంత సూర్య :



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రమేష్ గౌడ్ విజయానికి కృషి చేయాలని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల మూర్తి పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకుడిగా సామాన్య ప్రజల కష్టాలు విద్యార్థుల, ప్రజల సమస్యలపై ఎంతో అనుభవంతో కష్టపడి ప్రజల యొక్క మన్ననలు పొంది ప్రజల యొక్క ఇబ్బందులు కష్టాలను దగ్గరను చూసి నాయకుడు బిసి రమేష్ గౌడ్ అన్నారు. అనంతపురం నగర మేయర్ అభ్యర్థిగా ప్రజలు సేవ చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ముందుకొచ్చారని, ప్రజలు ఆయనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు తరాలకు ఇలాంటి నాయకుడు చాలా అవసరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనంతపురం నగరం విద్య, వైద్య రంగంలో అభివృద్ధిగా వెళ్లాలంటే ఒకసారి ప్రజల ఆలోచించి వైసీపీ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

రమేష్ గౌడ్‌కు ఈడిగ కులస్తుల స్వాగతం



స్థానిక రాయల్ నగర్‌లోని శ్రీ రేణుక యల్లమ్మ ఈడిగ భవన్‌లో ఈడిగ కులస్తులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్ గౌడ్‌ను ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఈడిగ కులస్తులందరూ పాల్గొని ఆయన విజయానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు పొందిన రమేష్ గౌడ్‌కు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ఈడిగ కులస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని గౌరవిస్తూ.. చిట్టూరి రమేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఐక్యంగా కృషి చేస్తామని ఈడిగ కులస్తులు సంకల్పం వ్యక్తం చేశారు. కులసంఘం నాయకులు, కార్యకర్తలు ఆయన విజయానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఈడిగ కులస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405